గుప్తనిధుల ఘటనలో నిందితుడు అదుపులోకి

గణపతి విగ్రహం ధ్వంసమైన దృశ్యం (ఫైల్)

కోడేరు, నవంబర్ 30 : ఉమామ హేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న గణపతి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనకు పాల్పడిన ఓ వ్యక్తిని స్థానిక పోలీసులు చాకచక్యంగా పట్టు కోగా, మరో ఇద్దరు పరారైనట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తున్నది. పోలీసులను చూసి పరారైన మిగతావ్యక్తుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈనెల 25న గణపతి విగ్రహంలో వజ్రాలు ఉన్నాయనే ఆశతో గుర్తు తెలియని దుండగులు వాహనంలో వచ్చి రెండు రోజుల పాటు కోడేరులో నివాసం ఉంటు పక్కాగా రెక్కీ నిర్వహించి విగ్ర హాన్ని అపహరిం చుకుపోవ డానికి విఫలయత్నమైన విషయం విదితమే. కాగా వారు వచ్చిన వాహనానికి గద్వాల సమీపంలోని పెట్రోలుబంకులో డీజిల్ పోసుకున్న రసీదు లభించిందని దీన్ని ఆధారంగా స్థానిక పోలీసులు గాలించగా కర్ణాకట రాష్ట్రం గుల్బర్గాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ మేరకు ఎస్ఐ గోకారి ఆధ్వర్యంలో మూడు రోజుల కిందట కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి దుండగులను పట్టుకోవ డానికి ప్రయత్నిం చగా ఒకరు దొరికినట్లు తెలి సింది. ఇంకా ఇద్దరు పోలీసులను చూసి పరారైనట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తిని ఈనెల 29న కోడేరు పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిస్తున్నట్లు ప్రచారం కొనసాగుతోంది. మిగతా నిందితుల కోసం పోలీసు బృందాన్ని అక్కడికి పంపినట్లు తెలిసింది. స్థానిక పోలీసులు ఎంతో చాక చక్యంతో వ్యవ హరించి దుండ గుల ఆచూ కీ కని పెట్టి కేసును చేధిస్తున్నారు. ఇదిలా వుండగా స్థానికంగా ఉన్న వ్యక్తుల సహకారం తోనే వేరే రాష్ట్రం వాళ్లు ఇక్కడికి వచ్చి ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడురోజుల పాటు తమ వాహనాన్ని గణపతి విగ్రహం దగ్గర ఉంచి రిపేరు అయిందని అడిగిన వాళ్లకు సమాధానం చెప్పి మరీ పక్కాగా రెక్కీ నిర్వహించి ఘటనకు పాల్పడ్డారంటే స్థానికుల అండదండలు తప్పనిసరిగా ఉండొచ్చని పలువురు తెలుతున్నారు. కావున పోలీసులు కూడా ఆ దిశగా విచారణ చేస్తే అన్ని విషయాలు వెలు గులోకి వస్తాయని అంటున్నారు. ఘటన జరిగిన వారం రోజుల్లోపే దుండ గులను కనిపె ట్టిన పోలీసులను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

ఆర్ఎస్పీపై అవినీతి ఆరోపణలు చేస్తే సహించం

తిమ్మాజిపేట, నవంబర్ 30 : రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలోని పేదలకు నాణ్య మైన విద్యను అందించి, ఉన్నతస్థాయికి తీసు కెళ్లేం దుకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గురుకు లాల కార్యదర్శిగా శ్రమించారని ఆయనపై అవినీతి ఆరోప ణలు చేస్తే సహించేది లేదని స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర నాయకుడు విజయకుమార్ శనివారం ప్రకటనలో విడుదల చేశారు. ఆరోపణలు చేసిన మంత్రి సురేఖ, కాంగ్రెస్ ప్రతినిధి మానవతారా యలు నిరూ పించాలని లేకపోతే క్షమాప ణలు చెప్పాలన్నారు. పదేండ్ల ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వలన ఎంబీబీఎస్, ఇంజి నీరింగ్ విద్యలు అభ్యసించారన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలలో సీట్లుసాధించి ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. ఆయనపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వెంటనే వ్యాఖ్యలు ఉపసంహరిం చుకుని క్షమాప ణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

సీఎం గారు ఇచ్చిన హామీ నెరవేర్చండి

నల్లబ్యాడ్జీలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

వెల్దండ, నవంబర్ 30 : సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఎస్ఏ ఉద్యో గులకు పే స్కేల్ చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే నెర వేర్చాలని ఉద్యో గులు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యో గుల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలు పుమేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఉద్యో గులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే పేస్కేల్ చేస్తానని హన్మకొండలో హామీ ఇప్పటికీ ఆ ఊసే లేదన్నారు. 15రోజుల్లో మాకు న్యాయం జరగకపోతే సమ్మె చేపడుతామని హెచ్చరించారు. దశల వారిగా ఆందో ళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు బాలయ్య, ఆంజనేయులు, పెంటయ్య, చంద్ర శేఖర్ కస్తూర్బాగాంధీ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 30 : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండల కేంద్రానికి చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి చదివే మోహన్ అనే విద్యార్థి ఇటీవల మహబూ బ్‌నగర్‌లో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డితో పాటు ఫిజికల్ డైరెక్టర్ బాలు శనివారం విద్యార్థిని మోహన్ అభినందించారు.

విద్యార్థుల మృతిపై న్యాయవిచారణ చేయాలి

కొల్లా పూర్ రూరల్, నవంబర్ 30 : గురుకుల వసతిగృహాల్లో వరుసగా జరు గుతున్న ఫుడ్‌పాయిజన్, ఆత్మహత్యల ఘటనపై న్యాయవిచారణ జరిపించి బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఎస్టీ హాస్టల్‌ను సందర్శించి మాట్లా డారు. మంత్రి కొండాసురేఖ ఫుడ్‌పా యిజన్ తినడం వల్ల జరగలేదు బయటి ఫుడ్ తినడం వల్లే జరిగిందని చెప్పడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రవి, గణేశ్, అర్జున్, సాయిప్రసాద్, వివేక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★ LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, Contact: 9966698792, 9505506523.
NT- MBNR

BUSINESS OFFER
★ బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సీఎం సభకు ఆర్టీసీబస్సులు..

ప్రయాణికుల ఆపసోపాలు

కల్వకుర్తి బస్టాండ్‌లో బస్సులకోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

కల్వకుర్తి, నవంబర్ 30 : సీఎం సభ ప్రయా ణికులకు తీవ్ర ఇబ్బం దులు తెచ్చిపె ట్టింది. బస్సులను చాలావరకు అధికారులు సీఎంసభకు జనాన్ని తరలించేందుకు కేటాయిం చడంతో రూట్లలోవెళ్లే బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఉదయం నుంచి ప్ర యాణికులు కల్వకుర్తి బస్టాండ్‌లో బస్సులకోసం ఎదురు చూడకతప్పని పరి స్థితి. ప్రధానరూట్లలో బస్సులు కొద్దిగా పరవా లేదనిపించినా.. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి రూట్లతో పాటు ఇతర గ్రామీణ ప్రాం తాలకు వెళ్లే బస్సులసంఖ్య పూర్తిస్థా యిలో తగ్గించి ఉండటంతో ప్రయా ణికులు బస్సుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూ బ్‌నగర్ వెళ్లే బస్సుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో బస్సు ఎక్కడానికే ప్రయా ణికులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. ప్రయా ణికులు తీవ్రస్థాయిలో ప్రభుత్వం, అధికారుల తీరుపై మండిపడ్డారు. ఎన్ని బస్సులు సీఎం సభకు తరలించారనే విషయమై కల్వకుర్తి ఆర్టీసీ బస్‌డిపో మేనేజర్‌ను వివరణ అడగానికి యత్నిస్తే.. డీఎం అందుబాటులోకి రాలేదు.

కొల్లాపూర్‌లో బస్సులకోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

నరకయాతన..

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 30 : బస్టాండ్‌లో బస్సులు లేకపోవడంతో ప్రయా ణికులు నరక యాతన పడ్డారు. మహబూ బ్‌నగర్‌లో సీఎంసభకు బస్సులన్నీ వెళ్లడంతో ప్రయా ణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చింది.ముందస్తు సమాచారం లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామాల నుంచి మహిళలు, గర్భిణులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు వెళ్లేవారు గంటల తరబడి నిరీక్షించి కోప ద్వేగానికి గుర య్యారు. ప్రతిరోజూ దూరప్రాంతాలకు వెళ్లి ప్రభుత్వ ప్రైవేటు మహిళా ఉద్యో గులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత్యంత్రం లేక ప్రైవేటు వాహనాల్లో వెళ్లిపోయారు. దీంతో వారు ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేశారని ప్రజలు ఆవేదన చెందారు.

ప్రతిఒక్కరికీ కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి రాజేశ్‌బాబు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌క ర్నూల్, నవంబర్ 30 : ప్రతిఒక్కరికీ ఈ ఫైలింగ్ అవగా హన, కమ్యూని కేషన్ స్కిల్స్ అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. తెలంగాణ జ్యుడీషియల్ న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో కోర్టు సిబ్బందికి ఈ సిటీ-11-2024 సామర్థ్యం పెంపుపై ఈ ఫైలింగ్ శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మనం ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్‌ద్వారా కోర్టులో జరిగేకేసు విచారణ వాయిదాలు కోర్టు ప్రొసిడింగ్స్ సులభతరంగా తెలుసుకోవచ్చన్నారు. న్యాయవాదులు వారి ఆఫీస్ నుంచే ఈ ఫైలింగ్ చేసుకొనే సదుపాయం కల్పించారని, రాబోయేకాలంలో పేపర్‌లెస్ కోర్టుగా మార్చాలనే ఈ రోజును హి స్టారిక్ డేగా ఈ ఫైలింగ్ సిస్టం ఎక్స్పర్ట్‌గా కావాలని 3.0 నుంచి 4.0గా అప్‌డేట్ చేశారన్నారు. జిల్లాలోని కల్వకుర్తి, అచ్చం పేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలను కోర్టు ప్రాంగణంలోనే ప్రారం భిచడం జరిగిందని, ఎలాంటి కక్షిదారుల ఖైా కేసు విషయం గురించి తెలుసు కోవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సబితా, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

సబ్‌జైల్‌ను సందర్శించిన జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, నవంబర్ 30 : జైలులోని ఖైదీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సీనియర్ సివిల్ జడ్జి సబిత సూచించారు. శనివారం ఆమె జిల్లా కేంద్రం సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆవర ణలోని పండ్ల, కూరగాయల మొక్కలను పరిశీలించారు. జైలు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, ఖైదీలకు మంచి పౌష్టికాహారంతో కూడిన వడ్డించాలని సూచించారు. ఆర్థికస్థోమత లేకుండా ఉన్న ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఆమె వెంట సబ్‌జైల్ సూపరిం టెం డెంట్ నాగరాజు ఉన్నారు.

సబ్‌జైల్‌ను పరిశీలిస్తున్న సీనియర్ జడ్జి సబిత

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

బిజి నేపల్లి, నవంబర్ 30 : మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఇరు వురికి తీవ్రగాయా లైన ఘటన చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిజినేపల్లికి చెందిన మహేశ్, శివప్రసా ద్‌లు బైక్‌పై నాగర్‌కర్నూల్ నుంచి బిజి నేపల్లికి వస్తుండగా మహబూ బ్‌నగర్ నుంచి నాగర్‌కర్నూల్ వెళ్తున్న ఆర్టీ సీబస్సు ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు జిల్లాదవా ఖానకు తరలించి ప్రథమచికిత్స అనంతరం పరి స్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

తిమ్మాజి పేట, నవంబర్ 30 : మండల కేంద్రం సమీపంలోని గుమ్మకొండ రోడ్డుపై శనివారం సాయంత్రం కారు, బైక్‌ను ఢీ కొన్న ఘటనలో ఒకరికి గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు పెట్రోల్ పంపు సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీ సీబస్సును తప్పిం చబో యిన కారు నడుపుతున్న వ్యక్తి బస్సు వెనుకానే వస్తున్న బైక్‌ను ఢీ కొట్టినట్లు వారు తెలిపారు. ప్రమాదంలో చందుబట్ల కు చెందిన వ్యక్తికి గాయాల య్యాయని తెలిపారు. అయితే కారులో అదుపులో రావడంతో ప్రమాదం తప్పిందని, కారులో విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు.

నేడు తరగతులు ప్రారంభం

నాగర్‌క ర్నూల్ రూరల్, నవంబర్ 30 : అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో నూతనంగా డిగ్రీ అడ్మి షన్లు పొందిన సెకండ్, థర్డ్ ఇయర్ వారికి నేటినుంచి తరగతులు ప్రారంభిం చనున్నట్లు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ క ళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. 1, 3, 5 సెమిస్టర్ తరగ తులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఏం చేశారని రైతుపండుగ..

వంగూరు, నవంబర్ 30 : రైతులకు ఏం ఒరగబెట్టారని ప్రభుత్వం రైతుపండుగ సంబురాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి గణేశ్ రావు, మార్కెట్‌మా జీవైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి శనివారం పకటనలో విమర్శించారు. రుణమాఫీ పూర్తి చేయకపోవడంతో పాటు రైతుబంధుకు మంగళం పాడినం దుకా వేడుకలని వారు ప్రశ్నించారు.

సగర సంఘం గ్రామకమిటీ ఎన్నిక

బిజి నేపల్లి, నవంబర్ 30 : మండలంలోని శాయిన్‌పల్లిలో సగరసంఘం గ్రామ కమిటీని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గ్రామఅధ్య క్షుడిగా కురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బంగారయ్య, కోశాధికారిగా శివ, గౌరవ అధ్యక్షులుగా సైదులు, ఉపాధ్య క్షులుగా స్వామి, సహాయ కార్యదర్శులుగా శ్రీశైలం, ప్రచార కార్యదర్శులుగా నరేందర్ తదితరులను ఎన్నుకున్నారు.

గుండాలలో అమావాస్య పూజలు

వెల్దండ, నవంబర్ 30 : అమావాస్యను పురస్కరిం చుకొని శనివారం గుండాలలో అంబరామలిం గేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకొని గుండంలో స్నానాలు చేసి శివ పార్వతులను దర్శించున్నారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణయ్య, శివకుమార్, సురేష్, సంతోష్ భక్తులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

తెలకపల్లిలో విద్యార్థులకు తెలుపుతున్న నాయకులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 30 : విద్యపై సమీక్ష నిర్వహిం చకుండా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం తోపాటు ఆయా మండలకేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లవి, శ్రీకాంత్, లక్ష్మి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

వెల్దండ, నవంబర్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ ఆరోపించారు. శనివారం ఫుడ్‌పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం స్పందించాలని పీడీఎస్‌యూ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్‌లో భాగంగా మండల కేంద్రంలో పాఠశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఉన్నారు.

భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 30 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థుల మరణాలు సంభవించినా ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు భాను చందర్, శివ, పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, నవంబర్ 30 : ప్రభుత్వపాఠశాలతో పాటు, గురుకుల విద్యాల యాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ పిలు పుమేరకు డివిజ న్అ ధ్యక్షుడు తరుణ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంత మైంది. కార్యక్రమంలో మంజునాథ్, శివ, ప్రకాశ్, శ్రీను, నరేశ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, నవంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ కాకుండా తగినవి ధుగా చర్యలు తీసు కోకుండా చర్యలు తీసు కోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు జమాలుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో రాష్ట్ర కమిటీ పిలు పుమేరకు ప్రభుత్వ పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలను మూసివేయించారు. కార్యక్రమంలో రావూఫ్, రహమాన్, సాయిచరణ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వెల్దండ మోడల్ పాఠశాలలో..

నిర్బంధాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు గణేశ్

కల్వకుర్తి బీసీ గురుకుల పాఠశాల గేటు వద్ద బీఆర్ఎస్వీ నాయకులు

కల్వకుర్తి, నవంబర్ 30 : నిర్బంధాలకు తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారిందని బీఆర్ఎస్వీ మండల శాఖ అధ్యక్షుడు దారమోణి గణేశ్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో బతకా డానికి, చివరకు శవాన్ని శ్మశానానికి తీసుకుపోవ డానికి కూడా నిర్బంధాలను ఎదుర్కోవల్సి వస్తుందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్వీ ఆదేశాల మేరకు పట్టణంలోని జ్యోతి బాపూలే వెనుకబడిన తరగ తుల బాలుర గురుకుల పాఠశాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్వీ నాయకులను పాఠశాలలోకి రాకుండా గేటువద్ద అడ్డుకున్నారు. ఉన్న తాధికారుల అనుమతి లేకుండా గురుకుల పాఠశాలలోకి రావొద్దని ప్రిన్సిపాల్ చెప్పారు. గేటుకు తాళం వేసుకున్నారు. గురుకుల పాఠశాలనే సందర్శిస్తే ప్రభుత్వానికి వచ్చే నొప్పి ఏంటని గణేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న..గురుకుల పాఠశాలలో పరిస్థి తులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఇవేవి బయటకు రాకుండా ప్రభుత్వం అంక్షలు విధిస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నరేశ్, పర్వతాలు,కృష్ణ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన తాసీల్దార్

కోడేరు, నవంబర్ 30 : మండలకేంద్రంలో బీసీ బాలుర వసతి గృహాన్ని శనివారం తాసీల్దార్ విజ య్ కుమార్ తనిఖీ చేశారు. ఉదయం 7.30 గంటలకు హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులు అంద జేసిన టిఫిన్లను పరి శీలించారు. ఆయన వెంట ఆర్ఐ సురేందర్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 30 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చకుంటే చర్యలు తప్పవని తాసీల్దార్ మోహన్ నిర్వాహకులను హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నభోజన సమయంలో పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పెడుతున్న భోజనంను పరి శీలించారు.

శ్రీధర్‌రావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 30 : ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరని కలెక్టర్ సంతోష్ అన్నారు. మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రావు ఉద్యోగ విరమణ పొందగా శనివారం జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతి థిగా హాజరైన కలెక్టర్ దంప తులను సన్మానించారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యో గికి సర్వసాధారణమే అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లాఅధికారుల సంఘం అధ్యక్షుడు వెటర్నరీ అధికారి రమేశ్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్‌సింగ్, జిల్లా క్రీడల అధికారి సీతారాంనాయక్, కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్‌లు పాల్గొని శ్రీధర్‌రావు దంప తులను సన్మానించారు.

రైతుపండుగకు దూరంగా రైతులు

ఉప్పునుంతల, నవంబర్ 30 : రెండు రోజుల నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతుపండుగ అవగాహన కార్యక్రమానికి మండలంనుంచి రైతులు ఎవరూ వెళ్లడం లేదని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్‌రావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన హామీలను ఏడాది కావొస్తున్న నెరవేర్చక పోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. సొంతపార్టీ కార్యకర్తలు తప్ప రైతులు పాల్గొనడం లేదన్నారు. ఆర్టీ సీబస్సులను రైతుపండుగకు వాడుకోవడంతో శనివారం గ్రామాల్లో బస్సులు నడవక ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 30 : కుష్టువ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని, 2027 సంవత్సరం నాటికీ జిల్లాను కుష్టువ్యాధి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి సూచించారు. డిసెంబర్2 నుంచి 15వతేదీ వరకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులను సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యా ధికారి వెంకటదాసు, డాక్టర్లు తారా సింగ్, భీమానాయక్, ప్రోగ్రాం అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాలల సింహగర్జన సభ

అచ్చం పేట, నవంబర్ 30 : నేడు హైదరాబా ద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని మాలల చైతన్య సమితి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకట్‌స్వామి ప్రకటనలో కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా అధ్యయనం చేయకుండా సీఎం రేవం త్‌రెడ్డి తమ స్వార్థ రాజ కీయాల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటిం చడం సరైందికాదని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకర ణను అడ్డుకునేవి ధంగా మాలలు పెద్దసం ఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

వ్యక్తిగత వివరాలు సేకరించడం సరికాదు

తాడూరు, నవంబరు 30 : ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే కులగ ణనకు సంబంధించిన సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరిం చడం సరికాదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. శనివారం తాసీల్దార్ కిరణ్మయికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. కార్యక్రమంలో డీహె చ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే విజయానికి పునాది

లింగాల, నవంబర్ 30 : విద్యార్థులకు ఆత్మవిశ్వాసమే విజయానికి పునాది అని సైకాలజిస్ట్ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జ్ఞాపక శక్తి, చదివితే ఎలా గుర్తు పెట్టుకోవాలి,పరీక్షల్లో రాసే సమయంలో మెళకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో బషీర్‌అహ్మద్, ఇన్‌చార్జి హెచ్ఎం కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.25లక్షల విరాళం

విరాళం అందజేస్తున్న రెడ్డిసేవాసంఘం

అచ్చం పేట రూరల్, నవంబర్ 30 : ఉమామహేశ్వరాలయంలో నిత్యాన్నదానానికి శనివారం భారీగా రూ.25లక్షల విరాళాన్ని నియోజకవర్గ రెడ్డిసేవాసంఘం ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులకు అందజేశారు. ఆల యానికి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నాసా కిట్స్ పంపిణీ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి సంవత్సరం నాసా ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సంస్థ నిర్వహించే అంతర్జాతీయ పోటీ పరీక్ష నిర్వహించారు. ఇందులో విద్యార్థులను మూడు గ్రూపులుగా స్పేస్ హోటల్, స్పేస్ కాలనీస్, ఆస్టరైడ్ మైనింగ్) విభజించి పరీక్ష నిర్వ హించారు. పరీక్షలో ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు జిల్లా విద్యార్థులు

జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 30 : నేడు జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్‌కు జిల్లా విద్యార్థులు ఏడుగురు రాష్ట్రస్థా యికి ఎంపికైనట్లు లక్ష్యధ్యాన్‌చంద్ కోచ్ రాణా మల్లేశ్ తెలిపారు. ఉషోదయ హై స్కూల్ ఏసీసీ క్వ్యారీ రోడ్ మంచిర్యాల డిస్ట్రిక్ట్‌లో జరగ బోయే 10వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియ న్‌షిప్(08, 10, 12) సంవత్సరాల సబ్ జూనియర్ బాల బాలికలకు చాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సర్టి ఫికేట్ పోటీలకు ఎంపికైన నాగర్‌క ర్నూల్ విద్యార్థులు అండర్-8 విభాగంలో కనిష్క-50మీటర్లల్లో, లలిత్ సుమన్‌చౌ హన్-50మీటర్లల్లో, నందకిశోర్ స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో , ఆరుష్ 300మీటర్లు, అండర్-10 విభాగంలో నిక్షిత్ లాంగ్ జంప్, మోక్షి300 మీటర్లలో అమిత్ సంతోష్ చౌహాన్ లాంగ్ జంప్‌లో రాష్ట్ర స్థాయి అథ్లె టిక్స్‌కు ఎంపిక య్యారు.

అభయుడి సన్నిధిలో భక్తుల సందడి

ఊర్కొండ, నవంబర్ 30 : మండలంలోని ఉర్కొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి సన్ని ధిలో కార్తీక అమావాస్యా కావడంతో శనివారం ఆలయానికి ఆధికసం ఖ్యలో వచ్చారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారని ఈవో సత్యచంద్రారెడ్డి అన్నారు. శనివారం సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చారని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని ఈవో అన్నారు.


ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు